Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 177 | Sunday : 22.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :177 | ఆదివారం 22 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4



# విశాఖలో యోగా.. ప్రపంచ రికార్డు

- విశాఖ వేదికగా గిన్నిస్ రికార్డు
- యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణః ప్రధాని నరేంద్రమోదీ
- యోగాంధ్ర ఒక చరిత్ర : సీఎం చంద్రబాబు
- యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవంః డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం

విశాఖలో శనివారం నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచ రికార్డును సాధించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. విశాఖలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరై యోగసనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ప్రపంచ దేశాలను కలిపింది. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. గత పదేళ్లలో కోట్ల మంది - మిగతా3లో



## సిరిసిల్ల అడ్డగా ఫోన్ ట్యాపింగ్..

- ప్రభాకర్ రావు కారణంగా ఫ్యామిలీలు నాశనం
- జడ్జీల ఫోన్లు  కూడా ట్యాపింగ్ అయ్యాయి
- ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చే ముందు కేటీఆర్ అమెరికా ఎందుకు వెళ్లారు
- 'అందరికంటే ఎక్కువ ఫోన్ ట్యాపింగ్‌పై ఆరోపణలు చేసింది నేనే
- హైదరాబాదు, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది.
- కేంద్ర మంత్రి బండి సంజయ్

# సరికొత్త చరిత్ర..

- యోగా డేపై సీఎం చంద్రబాబు
- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించాం
- ఒకేసారి రెండు గిన్నిస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమం
- యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారు
- 26 జిల్లాల్లో 26 థీమ్ బేస్ యోగా నిర్వహించామన్నారు



చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో నిర్వహించిన యోగా డే విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. యోగాంధ్ర సూపర్ హిట్ అని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని తెలిపారు. 3 లక్షల 3వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని.. ఒకేసారి రెండు గిన్నిస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు. ప్రజా చైతన్యం తోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర - మిగతా3లో



## పాక్ గొంతు ఎండాల్సిందే

- పాక్‌కు వెళ్లాల్సిన నీళ్లను రాజస్థాన్‌కు మళ్లిస్తాం
- "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం
- కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం.
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

- భారత్‌లో ఏ ఉగ్రదాడి జరిగినా పాక్ మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏ చర్య తీసుకోవడానికైనా మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం'
- అన్ని సమస్యలపై భారత్‌తో చర్చకు సిద్ధమే
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

### భూ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా

## 8.58లక్షల దరఖాస్తులు

- భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నాం
- దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చాం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్

భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా ఇవాళ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో - మిగతా3లో



## ఇజ్రాయెల్, ఇరాన్ సంఘర్షణపై కేంద్రం మౌనం తగదు

- కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యంలా కన్పిస్తోంది
- భారత దేశ నైతిక, వ్యూహాత్మక సంప్రదాయం నుంచి దూరంగా జరిగినట్లుగా కనిపిస్తోంది
- ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడుల వల్ల ప్రాంతీయంగా, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి
- కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ

### 2028లో రప్పా రప్పా..

# 3.0 లోడింగ్

- ట్రెండింగ్‌లో హరీష్ రావు ఫొటో
- పటాన్ చెరు నియోజకవర్గ రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిన్నారంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా
- ధర్నాలో ప్రత్యేక ఆకర్షణగా ప్లకార్డులు
- 'కేటీఆర్‌పై కేసు పెట్టడం.. కేసీఆర్‌ను కమిషన్ ముందుకు పిలవడం తప్ప రేవంత్ ఏం చేశాడు.







## ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే

- రాహుల్ గాంధీ డిమాండ్‌ను తిరస్కరించిన ఈసీ
- సీసీటీవీ ఫుటేజీ ఫుటేజ్ ద్వారా ఓటు వేసినవారిని, వేయని వారిని గుర్తించవచ్చు
- ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143



# ఎస్ఆర్ పురం మండలంలో బాబు యాదవ్ జన్మదిన వేడుకలు



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**
తెలుగుదేశం పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ బాబు యాదవ్ జన్మదిన వేడుకలను టిడిపి యువ నాయకుడు ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో ఎస్ఆర్ పురం మండలంలో ఘనంగా నిర్వహించారు పుల్లూరు క్రాస్ రోడ్‌లో చిత్తూరు పుత్తూరు రహదారి పక్కన బాబుయాదవ్ జన్మదిన సందర్భంగా భారీ కేకకట్ చేసి టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు మిత్రులందరు బాబు యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూరి రెడ్డి గల్లా, గిరి, వినాయకం, వంశీ ప్రభు అశోక్, ఎస్ ఆర్ పురం మండల యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సర్పంచ్ బండి శశి ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో
# అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి పంచాయతీలో స్థానిక సర్పంచ్ బండి శశి ఆనందరెడ్డి ఆధ్వర్యంలో మరియు ఆర్‌డబ్ల్యు మేడం సచివాలయ సెక్రెటరీలు అంగన్వాడి టీచర్ సంఘమిత్ర గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు స్కూల్ టీచర్లు స్టూడెంట్స్ అందరూ యోగాలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

### యోగా అనేది ఓ దివ్యౌషధం
# బిసియన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి .నాగరాజ్ బీసీఎన్




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**
విద్యాసంస్థల ఆధ్వర్యములో జూన్ 21న 'అంతర్జాతీయ యోగాదినోత్సవము'నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి.నాగరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయినారు. ఆయన మాట్లాడుతూ జూన్ 21నే యోగాదినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఏంటంటే.. జూన్ 21ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజుని, కనుక శనివారం రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకొనుచున్నామని తెలిపారు. యోగా మానసిక సమస్యలకు పరిష్కారంగా చెప్పబడుతోందిని, ప్రతీ రోజు యోగాభ్యాసం చేయడం వల్ల ఒత్తిడి తగ్గి మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, ఒత్తిడితో పాటు ఆందోళన, నిరాశ, నిస్పృహలకు చక్కటి ఔషధం యోగా అనీ, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, మానసికస్థితి మెరుగుదల, మెదడుపై ఒత్తిడినితగ్గిస్తుంది అని మనసుకు శరీరానికి మధ్య ఉన్న సంబంధాన్ని యోగాదృఢం చేస్తుందని, 'యోగము' అంటే సాధన అనీ, యోగా అనేది ఒత్తిడిని తగ్గించడంలో, శారీరక బలాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల్లోఉండే క్యాల్షియంకూడా తరుగుతూఉంటుందని దీని ఫలితంగా ఎముకలు బలహీనం అయిపోతాయని, ఈ పరిస్థితుల్లో బోలు ఎముకలవ్యాధి సోకే అవకాశం ఉందిని, యోగాలో కొన్ని ఆసనాలు చేయడం ద్వారా ఎముకలు శక్తివంతమై వాటి యొక్క బరువు కూడా పెరుగుతుందని కనుక శారీరకంగా, మానసికంగా ధృఢంగా మారతారని, యోగా అనేది ఓదివ్యౌషధం అని తెలిపారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా.ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ యోగాలో ప్రాణాయామం చాలాముఖ్య మైనది, దీని వల్ల విద్యార్థులలో జ్ఞాపక శక్తి, ఏకాగ్రత మెరుగు పడుతుందనితెలిపారు. బాడీ ఫిట్‌గా ఉండాలంటే యోగతోనే సాధ్య మవుతుందని, ఆసనాలుచేస్తే రక్త ప్రసరణ మెరుగవుతుంది, దీంతో గుండె ఆరోగ్యానికి హాని కలిగించే కొలెస్ట్రాల్, హైబీపి, అధిక బరువుని కంట్రోల్ చేయడంలో యోగా హెల్ప్ చేస్తుంది తెలిపారు.ఈ కార్యక్రమములో బిసియన్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు పెద్దఎత్తున పాల్గొని సుఖాసనం, ఆంజనేయాసనం, భుజంగాసనం, పవనముక్తాసనం, నటరాజాసనం, వృక్షాసనం వంటి ఆసనాలను చేసారు. ఈ కార్యక్రమములో బీసీఎన్ విద్యాసంస్థల సెక్రటరీ ఎన్. సాగర్ రాజ్, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్డా.ఎస్ భాస్కరన్, లైబ్రేరియన్ డా శరవణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఆఫీసర్ జె. మాధవన్, గంగాధరన్, పిఆర్వో ప్రవీణ్ కుమార్, కుప్పండిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సుధారాణి, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విమల జోసెఫ్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సుప్రియ, పబ్లిక్ స్కూల్ హెడ్ మిస్ట్రెస్ దమయంతి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెక్కునత్తం పంచాయతీ రైతు సేవా కేంద్రం వద్ద యోగాంధ్ర కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**
కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ రైతు సేవా కేంద్రం వద్ద యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, యూనిట్ ఇంచార్జి కనకరాజు, పార్టీ అధ్యక్షులు బీరప్ప, మునిరత్నం, యువత అధ్యక్షులు నాగరాజు, బాలు, వెంకటాచలం, మాదేశ్ సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి మురళి, విఆర్ ఓ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో
# 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం

**వరదయ్య పాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 21:**





జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, కరిపాకం, ప్రధానోపాధ్యాయులు పి.రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఇందులో ఉపాధ్యాయులు విద్యార్థులు యోగసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ యోగా ద్వారా మన శరీరంమనసు కూడా ప్రశాంతంగా మారుతుందన్నారు. ప్రతిరోజూ కనీసం కొంతసేపు అయినా యోగా చేయడంద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవచ్చన్నారు. యోగా ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగం కావాలని విద్యార్థులను కోరారు. యోగా మన శరీరాన్ని మనసును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడుతుందన్నారు. నిత్య యోగా అభ్యాసం ద్వారా వ్యాధులు తగ్గుముఖం పడుతాయి. నిత్యం తీవ్రఒత్తి డికి గురికావడం, ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కోవడం, గంటలపాటు పనిచేయడం వంటి కారణాలవల్ల ప్రజలు శారీరక మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలియజేశారు. యోగ అనేది ఒక గొప్ప ఉప సమనం, ఆరోగ్య సాధనంగా భావించ వచ్చన్నారు. యోగలోని ఆసనాలు,శ్వాస, వ్యాయామాలు ధ్యానం ద్వారా శరీరం మనస్సు ప్రశాంతంగా మారుతుందని సూచించారు. యోగా చేయడం వలన ఒత్తిడిని తగ్గించడం, శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, పనిసామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుం దన్నారు.నిత్య జీవితంలో యోగా సాధన చేసుకుంటూ వెళితే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుష్యంత రెడ్డి, వేంకటేశ్వర్లు, మీరయ్య, ఏడుకొండలు, రమణ, కుమార్, మునెమ్మ, శ్రీను, మనోహర్‌లు పాల్గొన్నారు.

# ఈ పాఠశాల స్థలం నాదే... రాజేందర్ నాయుడు

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**



లీలా లిటిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నడిపే పాఠశాల స్థలం నాదే అని ఎస్ఆర్ పురం మండలం రేపల్లె గ్రామానికి చెందిన రాజేంద్ర నాయుడు తెలిపారు.నా భార్య కృష్ణవేణికి పుల్లూరు క్రాస్ రోడ్‌లో సర్వేనెంబర్ 35/4లో 2000 సంవత్సరంలో మాకు పట్టా ఇచ్చారు ఈ స్థలంలో అక్రమంగా పాఠశాల నిర్మించారు ఈ స్థలాన్ని నాకు తెలియకుండా మూడో వ్యక్తికి ఎలా అమ్ముతారు. దీనికోసం నేను న్యాయ పోరాటానికి కూడా సిద్ధపడతాను అని రాజేందర్ నాయుడు తెలిపారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం



**వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 21:**
అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా మనదేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు విశాఖ తీరంలో శనివారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా గంగాధర నెల్లూరు నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ పిలుపు మేరకు తన ఇంటి వద్ద యోగాసనాలు వేసిన టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రా రెడ్డి.

# మానసిక ఒత్తిడిని దూరం చేయడమే యోగా లక్ష్యం
### ఎమ్మెల్యే నల్లారికిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**
అన్నమయ్య జిల్లా పీలేరు 11వ అంత ర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా గ్యారంపల్లి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ నందు జరిగిన యోగాంధ్రకార్యక్రమంలో మన పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమములో షీ దివ్యయోగ విద్యాలయం అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.యెస్.లక్ష్మి కామన్ యోగ ప్రోటోకాల్ డెమో చేసి అందరితో సాధన చేయించడం జరిగినది. ఈ కార్య క్రమంలో గ్యారంపల్లి ఏ.పీ రేషన్షియల్ స్కూల్ సిబ్బంది గ్యారంపల్లి ఆయుష్ డిపార్ట్మెంట్ యోగ ఇన్స్పెక్టర్ శ్రీలత ఎంపీ డీవో సుధాకర్ హెడ్మాస్టర్ సుబ్రమణ్యం గ్రామ ప్రజలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పలుగ్రామాల్లో ఆర్వోవాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**
శ్రీకాళహస్తి ఓబులాయ పల్లి ఎస్టీ కాలనీ, ఎర్రంరెడ్డి పల్లె నందు ఎన్నికల సమయంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా పర్యటించి తాగునీటి సమస్య తీరుస్తానని హామీ ఇచ్చిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి . ఇచ్చిన హామీ మేరకు శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఓబులాయ పల్లి ఎస్టీ కాలనీ , ఎర్రంరెడ్డి పల్లె నందు ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించి కాలనీ వాసుల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలం ఓబులయపల్లి పాఠశాలను సందర్శించి పాఠశాలకు మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని అని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజం కోసమే యోగ ఎస్ సి వి నాయుడు




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**
అంతర్జాతీయ యోగాదినోత్సవం పురస్కరించుకొని శ్రీకాళహస్తిలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో యోగదినోత్సవం నిర్వహించారు. యోగ మాస్టర్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేసి ధ్యానం చేశారు. యోగమనిషిని సమాజాన్ని ఉన్నత స్థితిలో నిలిపే సాధనమని అందుకే ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు యోగాదినచర్యలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారని ఎస్సివి నాయుడు అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శ్రీకాళ హస్తిలో మాజీ శాసనసభ్యులు ఎస్సివి నాయుడు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్సివి స్వగృహంలో యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా యోగా మాస్టర్ భారతి సారధ్యంలో ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు ప్రజలు యోగాసనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ మాస్టర్ భారతి యోగాలో వివిధ రకాల యోగ పద్ధతులు ధ్యానం యోగాకుఉన్న బాంధవ్యంయోగా చేయాల్సిన పద్ధతులు వివరించారు. ఎస్ సి వి నాయుడు మాట్లాడుతూ యోగా అనేది మానసిక శారీరక కలయికతో ప్రశాంతమైనదృఢత్వం ఇస్తుందని తద్వారా ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని దీని కోసమే ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రజల జీవన దైనందిక జీవితంలో యోగభాగస్వా మ్యం కావాలని కోరారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే ముని రామయ్య, ఎస్సివి దిలీప్, గురు దశరథన్, నారాయణ యాదవ్, సత్రవాడ ప్రవీణ్ కుమార్, ప్రకాష్ నాయుడు, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి తహశీల్దారుగా జనార్ధన రాజు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 21:**
శ్రీకాళహస్తి తహశీల్దారుగా జనార్ధన రాజు శనివారం బాధ్యతలుచేపట్టారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది సాదర స్వాగతం పలికి బాధ్యతలు అప్పగించారు. గతంలో ఇక్కడ తహశీల్దారుగా పనిచేసిన లక్ష్మీ నారాయణ సాధారణ బదిలీల్లో భాగంగా తిరుపతి కలెక్టరేట్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో చిన్నగుంత కల్లు తహశీల్దారుగా పనిచేస్తున్న జనార్ధన రాజు శ్రీకాళహస్తి తహశీల్దారుగా బాధ్యతలు తీసు కున్నారు. కార్యాలయంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవె న్యూ సమస్యల సత్వరపరిష్కారం కోసంతనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జనార్ధన రాజు తెలిపారు.

# కంచర్ల రామయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న కుప్పం టిడిపి నాయకులు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 21:**
ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య గురువారం తుది శ్వాస విడిచిన సంగతి విధితమే. ఆయన అంత్యక్రియలను హిందూ సాంప్రదాయ పద్ధతిలో ప్రకాశం జిల్లా కందుకూరులో శనివారం నిర్వహించారు. ఈ అంత్యక్రియలలో కుప్పం తెలుగు తమ్ముళ్లు పాల్గొని, పార్థవదేహానికి నివాళులు అర్పించి, అయన ఆత్మ శాంతి కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కడా కమిటీ సభ్యులు డాక్టర్ సురేష్ బాబు సతీష్ సమేతంగా పాల్గొనగా, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, రాజారామ్, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర్నాథ్, నాయకులు కందస్వామి, రవి, మళ్ళానూరు కల్రై, బాలాజీ, కదిరిప్ప తదితరులు పాల్గొన్నారు.

### మేరియా చారిటబుల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌ఆధ్వర్యంలో
# మొక్కలు నాటే కార్యక్రమం



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం ప్రభుత్వ బాలికల పాఠశాలలో గ్రేస్ మేరియా చారిటబుల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 6వ తరగతి లో చేరిన విద్యార్థులకు పిల్లలు చదివే 5 సంవత్సరంలో వాళ్ళు చెట్లను పెంచాలి అనే ఉద్దేశంతో ట్రస్ట్ నిర్వాహకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమలో పాఠశాల సిబ్బంది. మల్లికార్జున,దయానంద్ అలాగే ట్రస్ట్ సిబ్బంది ఆరోక్య రాజ్, జేసుమేరీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన వైసిపి నేతలు



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 21:**
అన్నమయ్యజిల్లా పీలేరు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని పీలేరు వైకాపానేతలు కలిశారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ అభివృద్ధి గురించి తదితర విషయాలు మాట్లాడారు, నియోజవర్గ అభివృద్ధికితన వంతుసహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూధన రెడ్డి,నరేందర్ రెడ్డి, ఉమాకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 2028లో రప్పా రప్పా.. 3.0 లోడింగ్..

**సంగారెడ్డి:** పుష్ప-2 సినిమాలోని రప్పా.. రప్పా.. డైలాగ్ తెలుగు రాష్ట్రాల్లో మరోసారి సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. తాజాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తలపెట్టిన రైతు మహా ధర్నాలో రప్పా.. రప్పా.. ప్లకార్డులు, పోస్టర్లు దర్శనమిచ్చాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు.. ఫుల్ జోష్‌లో కనిపించారు. పటాన్ చెరు నియోజకవర్గ రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిన్నారంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా జరుగుతోంది. ఈ ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. హరీష్ రావు రైతు మహా ధర్నాలో రప్పా.. రప్పా.. ప్లకార్డులను కార్యకర్తలు చూపించారు. 2028లో రప్పా.. రప్పా.. 3.0 లోడింగ్ అంటూ ధర్నాలో ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో, ధర్నాలో ప్రత్యేక ఆకర్షణగా ప్లకార్డులు నిలిచాయి. మరోవైపు.. హరీష్ రావు మాట్లాడుతూ.. 'కేటీఆర్‌పై కేసు పెట్టడం.. కేసీఆర్‌ను కమిషన్ ముందుకు పిలవడం తప్ప రేవంత్ ఏం చేశాడు. రాష్ట్రంలో ఏ సర్వే చేసిన మళ్ళీ అధికారంలోకి బీఆర్ఎస్ వస్తుంది అని అంటున్నాయి. రెండు లక్షల మంది రైతుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుంది.. మీ అందరికి రైతు భరోసా వచ్చే వరకు పోరాటం ఆపేది లేదు. ఇది ఆరంభం మాత్రమే. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని తలవకుండా రేవంత్ స్పీచ్ ఉండదు' అంటూ ఘాటు విమర్శలు చేశారు. రెండు లక్షల మంది రైతులు ఔటర్ రింగ్ రోడ్డు మీద ధర్నా చేస్తే రేవంత్ మైండ్ బ్లాక్ అవుతుంది.




రైతుబంధు ఇవ్వకపోతే రంగారెడ్డి, మల్కాజిగిరి, సంగారెడ్డి రైతులందరూ కదులుతారు జాగ్రత్త. వెంటనే రెండు లక్షల మంది రైతులకు రైతుబంధు ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది. దేవాదుల ఏ బేసిన్ లో ఉందని రేవంత్ అడగడం హాస్యాస్పదం. నల్లమల్లల పుట్టిన అని చెప్పుకొనే రేవంత్.. నల్లమల్ల ఎక్కడ ఉంది? అని అడుగుతున్నాడు. కౌశిక్‌ను అరెస్ట్ చేయడం దారుణం.. రేవంత్‌ని ప్రశ్నిస్తే అర్ధరాత్రి ఓ అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేశారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విశాఖలో యోగా.. ప్రపంచ రికార్డు

-మొదటిపేజీ తరువాయి

జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైంది. యోగాంధ్ర ద్వారా చరిత్ర సృష్టించాం. యోగాంధ్రలో పాల్గొనేందుకు దాదాపు 3.3 లక్షల మంది వచ్చారు. తొలిసారి రెండు గిన్నిస్ రికార్డులు సృష్టించాం. రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కోసం 2.45 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షల మందికి సర్టిఫికెట్లు ఇవ్వాలని అనుకుంటే.. ఇప్పుడు 1.80 కోట్ల మందికి సరిఫికెట్లు ఇవ్వాల్సి వస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రపంచ యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవం. యోగా విశిష్టతను రుగ్వేదం చెబితే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశ్వవ్యాప్తం చేశారు. రుగ్వేదం యోగా విశిష్టతను, గొప్పదనాన్ని చెబితే దానిని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వవ్యాప్తం చేశారన్నారు యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసు కోవాలని, విశ్వ నరుడు నరేంద్ర మోదీ పిలుపు మేరకు యోగా దినోత్సవాన్ని "యోగా ఒకే భూమి ఒకే ఆరోగ్యం అనే థీమ్ ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మం తాలూకు విశిష్టతను యోగా ద్వారా ఖండాంతరాలకు చేర్చిన ఘనత నరేంద్ర మోదీదే. యోగా సాధకులు ఎంతటి దఢ



చిత్తాన్ని కలిగి ఉంటారో ఒత్తిడి జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడ తారో అన్నదానికి మోదీ నిలువెత్తు ఉదాహరణ యోగా డే విషయమై మోదీ ప్రతిపాదనకు 177 దేశాలు ఆమోదం తెలిపాయి.

**విశాఖ వేదికగా గిన్నిస్ రికార్డు**

విశాఖ వేదికగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. ఈ విశిష్ట కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీతోపాటు గౌరవ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఈ కార్య క్రమానికి లక్షలాది మంది ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు,పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్రీడాకారులు, యోగా సంఘాలు, నౌకాదళం, కోస్ట్ గార్డు సభ్యులు,పారిశ్రామిక వేత్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వీరంతా విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు దాదాపు మూడు లక్షల మంది ప్రజలు సామూహిక యోగా ప్రదర్శనలు చేశారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దాదాపు 2 లక్షల మంది ఆసనాలు వేశారు. సముద్రంలో యుద్ధ నౌకలపై నేవీ సిబ్బంది, వారి కుటుంబాలు వేసిన యోగసనాలు అందరినీ ఆకర్షించాయి. అంతకు ముందు ప్రధాని మోదీ యోగా స్మారక పోస్టల్ స్టాంప్ విడుదల చేశారు.

# భాగ్యనగరంలో బొగ్గు విక్రయ కేంద్రం

**అదిలాబాద్ :** తెలంగాణలో చిన్న పరిశ్రమలే టార్గెట్ గా సింగరేణి యాజమాన్యం వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టింది. సింగరేణిలో ఏటా 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది. తెలంణలోని థర్మల్ విద్యుత్ కేంద్రంతోపాటు ఇతర రాష్ట్రాలకు సింగరేణి నుంచి ఏటా బొగ్గు సరఫరా జరుగుతోంది. హైదరాబాద్ మహానగరంగా విస్తరించి, అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతున్నతరుణంలో, నగరం చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో చిన్న తరహా పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. ఈ పరిశ్రమల నిర్వహణకు అవసరమైన బొగ్గు కోసం ఇన్నాళ్లు రామగుండం లేదా కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోంది. తక్కువ మొత్తంలో బొగ్గు అవసరమైనప్పటికీ , దూరప్రాంతం నుంచి సరఫరా చేసుకోవడంతో రవాణా ఖర్చులు వినియోగదారులకు భారంగా మారుతున్నాయి. ఈ ప్రభావం బొగ్గు విక్రయాలపై పడటంతో ఆశించిన స్దాయిలో సింగరేణిలో బొగ్గు విక్రయాలు జరగడంలేదు. దీనిపై దృష్టి సారించిన సింగరేణి యాజమాన్యం హైదరాబాద్ బహిరంగ మార్కెట్ పై కన్నేసింది. బొగ్గు ఎగుమతులు భారీగా పెంచేందుకు భాగ్యనగరాన్ని టార్గెట్ చేసింది. అతి త్వరలో హైదరాబాద్‌లో సింగరేణి బొగ్గు విక్రయ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. తెలంగాణ రాజధానిలో విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా బొగ్గు అవసరాలకు ఇకపై హైదరాబాద్ చుట్టుప్రక్కల పరిశ్రమల నిర్వాహకులు రామగుండం, కొత్తగూడెం వెళ్లాల్సిన పనిలేదు. రవాణాఖర్చుల భారం భారీగా తగ్గుతాయి. హైదరాబాద్ విక్రయ కేంద్రంలోనే బొగ్గు అందుబాటులోకి రావడంతొ? విక్రయాలు ఊహించని స్దాయిలో పెరుగుతాయి. ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా బొగ్గు తరలించేదుకు టన్నుకు 1600 రూపాయలు ఖర్చవుతుంది. రైలు మార్గం ద్వారా తరలించేందుకు టన్నును 500 రూపాయలు అవుతుంది. భారీ మొత్తంలో బొగ్గును హైదరాబాద్ విక్రయ కేంద్రానికి తరలించి, అక్కడ నుంచి నేరుగా అమ్మకాలు జరపడం ద్వారా డిమాండ్ పెరగడంతోపాటు సరఫరా సులభతరం అవుతుంది. హైదరాబాద్ చుట్టు ప్రక్కల పరిశ్రమలతోపాటు సమీపంలోని జిల్లాల నుంచి హైదరాబాద్‌కు రవాణా సదుపాయం ఎనీటైమ్



అందుబాటులో ఉంటుంది కాబట్టి విక్రయాలు ఊహించని ఊపందుకుంటాయి. ఇలా సింగరేణి చరిత్రలో గతంలో ఎన్నడూ లేనట్లుగా బహిరంగా మార్కెట్‌లో సింగరేణి బొగ్గు విక్రయాలు ప్రారంభించడం ద్వారా సింగరేణి సంస్దకు లాభాల పంట ఖాయమని యాజమాన్యం భావిస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా విస్తరించిన వ్యాపారం ద్వారా వచ్చే లాభాల వల్ల సింగరేణి కార్మికులకు మేలు జరుగుతుందని, ఆర్దికంగా కార్మికులు బలోపేతం అయ్యేందుకు ఇది మంచి అవకాశం కావడంతో కార్మికుల నుంచి సైతం హర్షం వ్యక్తమవుతోంది. హైదరాబాద్ కేంద్రంగా బహిరంగ మార్కెట్‌లో బొగ్గు విక్రయం నిర్ణయం సరైనదే అయినప్పటికీ నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలిని భావించింది సింగరేణి యాజమాన్యం. ఈ నేపధ్యంలో నాణ్యత తక్కువగా ఉండే జీ 14, జీ 15 బొగ్గు సరఫరా నిలిపివేయాలనే నిర్ణయం తీసుకున్నారు. క్వాలిటీ బొగ్గు జీ 13ను మాత్రమే బహిరంగ మార్కెట్ లోకి సరఫరా చేయాలని భావించారు. ఇలా టార్గెట్ హైదారాబాద్ ద్వారా ఊహించని స్దాయిలో బొగ్గు విక్రయాలు పెరుగుతాయని సింగరేణి సంస్ద పూర్తి నమ్మకంతో ఉంది. సాధ్యమైనంత వేగంగా తెలంగాణ రాజధానిలో విక్రయ కేంద్రం ఏర్పాటు, బొగ్గు అమ్మకాలను ప్రారంభించడం ద్వారా బహిరంగ మార్కెట్ సింగరేణి సత్తా చాటేందుకు సిద్దమవుతోంది

## భూ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా 8.58లక్షల దరఖాస్తులు

-మొదటిపేజీ తరువాయి

విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## ఆ సమాచారాన్ని 30 లోపు ఇస్తాం..

-మొదటిపేజీ తరువాయి

సుందిళ్ల బరాజ్‌లలో సైతం లోపాలు బయటపడ్డాయి. ఈ మూడు బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్‌తో రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. దీంతో నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, పలువురు ఐఏఎస్‌లు, మాజీ ఐఏఎస్‌లు, మాజీ మంత్రులకు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించింది. కమిషన్ గడువు వచ్చే నెలాఖరుతో ముగియనుండగా, ఆ లోగానే ప్రభుత్వానికి నివేదిక సమర్పించే అవకాశం ఉంది.

## రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ.. ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసులతో వేధిస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్:** రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టు చాలా దారుణమని మండి పడ్డారు. ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. విదేశాల నుంచి వస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తప్పుపట్టారు. మనోజ్ రెడ్డి అనే వ్యాపారిని బెదిరించిన కేసులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వరంగల్ సుబేదారి పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేశారు. అనంతరం వరంగల్‌కి తరలించారు. ఎమ్మెల్యే తరచూ బెరదింపులకు దిగుతున్నాడని, రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని మనోజ్‌రెడ్డి భార్య కట్టా ఉమాదేవి హనుమకొండ సుబేదారి పోలీసులకు ఏప్రిల్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై 308(2), 308(4), 352 బీఎన్ఎస్ సెక్షన్ల కింద సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిరిసిల్ల అడ్డగా ఫోన్ ట్యాపింగ్..

**కరీంనగర్:** హైదరాబాదు, సిరిసిల్ల కేంద్రంగా తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు కేంద్రమంత్రి బండి సంజయ్. ప్రభాకర్ రావు చాలామంది సంసారాలు నాశనం చేశారు.. జడ్జీల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చే ముందు కేటీఆర్ అమెరికా ఎందుకు వెళ్లారు అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో భాగంగా సిట్ నోటీసులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. తాజాగా బండి సంజయ్ మాట్లాడుతూ.. 'అందరికంటే ఎక్కువ ఫోన్ ట్యాపింగ్‌పై ఆరోపణలు చేసింది నేనే. హైదరాబాదు, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావు అనేక మంది ఉసురు పోసుకున్నారు. జడ్జీల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పజెప్పాలి. పెద్దాయన చెబితే ఫోన్ ట్యాపింగ్ చేశామని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్‌కి ఇంకా ఎందుకు నోటీసులు ఇవ్వలేదు?. ఫోన్ ట్యాపింగ్‌కు కారణం కేసీఆర్, కేటీఆరే. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ అయ్యింది. ప్రభాకర్ రావు సీఎంవో ఆఫీసుని అడ్డాగా చేసుకుని ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఆయనకు రాచమర్యాదలు చేయడం బంద్ చేయండి. అందరి జీవితాలు నాశనం చేసిందే ప్రభాకర్ రావు. నన్ను పేపర్ లీక్ అయ్యిందని ప్రభాకర్ రావు అదేశాల మేరకే అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభాకర్ రావు అండ్ కో వారిని కాపాడే ప్రయత్నాలు చేస్తోంది. తెలంగాణను సర్వనాశనం చేసిందే కేసీఆర్ ఫ్యామిలీ. ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చే ముందు కేటీఆర్ అమెరికా ఎందుకు పోయారు?. కేటీఆర్ అమెరికా పోయి ప్రభాకర్ రావుతో మాట్లాడిన తర్వాతనే ఆయన ఇండియాకు వచ్చాడు. నాకు సిట్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది.. విచారణకు హాజరవుతాను' అని స్పష్టం చేశారు.

# సరికొత్త చరిత్ర..

-మొదటిపేజీ తరువాయి



మోదీ యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.

**అందరికీ అభినందనలు**

యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్ బేస్ యోగా నిర్వహించామన్నారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారని తెలిపారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్లమంది యోగా చేసినట్లు వెల్లడించారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని.. నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ సీఎం అభినందనలు తెలియజేశారు.

**ప్రధానికి సీఎం కృతజ్ఞతలు**

11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామన్నారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామని తెలిపారు. యోగా వల్ల కుటుంబానికి భారం కాదని.. రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామని చెప్పారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి లోకేష్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరని.. ప్రధాని ప్రశంసలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు

# కడ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం మెగా సక్సెస్










**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 21:**
కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడా) ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఎన్టీఆర్ క్రీడాప్రాంగణంలో 11వ అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా నిర్వహించిన "యోగాంధ్ర" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ మహా కార్యక్రమంలో 5,000 మందికి పైగా ప్రజలు పాల్గొని యోగా ప్రాముఖ్యతను పంచుకున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిం చేందుకు, ప్రజల్లో యోగామీద అవగాహన పెంచే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఈ సందర్భంగా కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ కుప్పం నియోజక వర్గంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ దిగ్విజయంగా సాగేందుకు ముందస్తుగా చర్యలు తీసుకున్నట్టు తన సన్నిహితులు ఉత్తరాది రాష్ట్రాల నుంచి తనకు ఫోన్ ద్వారా కుప్పంలో మరియు ఆంధ్రప్రదేశ్ లో గిన్నిస్‌రికార్డు సృష్టించే దిశగా యోగా కార్యక్రమం నిర్వహించడం అభినందించ దగ్గ విషయమని తెలిపారని అన్నారు. ధ్యానం యోగాద్వారా మనసును ప్రశాంతంగా ఉంచుకోగలుగుతామని ఉద్యోగులు విద్యార్థులు ప్రజలు తమ దైనందిన ఒత్తిడి జీవితాన్ని నిర్వహిస్తుంటే దాని నుండి ఉపశమనానికి ఈ యోగా ఆసనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అంతకుముందు యోగా కార్యక్ర మాన్ని కడా పిడి వికాస్ మర్మత్ ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, అధికారులు నేతల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత సాంస్కృతిక కార్యక్రమాలతో మొదలై ఐదువేల మందితో యోగాసనాలను వేయించినయోగా గురువులు వాటి ప్రాశస్త్యం గురించి తెలియజేశారు. కాగా ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి యోగా పోటీలలో పాల్గొని విజయం సాధిస్తున్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.తేజశ్రీని కడ పిడి వికాస్ మర్మత్ దుశ్శాలువ కప్పి అభినందించారు. ఈ సందర్భంగా కడ పిడి మాట్లాడుతూ చిన్నారి తేజశ్రీ కుప్పం పరిధిలోని జయప్రకాశ్ రోడ్డు నందు నివాసముంటున్న శ్యామల, కృష్ణంరాజుల కుమార్తె అని తెలిపారు. చిన్నతనం నుండి యోగా పట్ల ఆసక్తి పెంచు కొని ఉత్తమప్రతిభ కనపరి చినందున రాష్ట్రస్థాయి పోటీలకు చిన్నారి ఎంపికైందని పేర్కొన్నారు. యోగాను నిత్య జీవితంలో ఒక భాగంగా మార్చుకుని నిరంతర సాధన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి యోగ పోటీలకు శిక్షణ ఇచ్చిన శ్రీ కళాక్షేత్రం యోగా మాస్టర్ బి పవిత్ర ఎం.ఎస్, సినిపలువురు అభినందించారు. "యోగం అనేది కేవలం వ్యాయామం కాదని ఇది శరీరానికి, మనస్సుకు, ఆత్మకు శాంతిని చేకూర్చే మార్గమని అన్నారు. కుప్పం ప్రజల ఆరోగ్యం కోసం ఇటువంటి విస్తృత స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణ మని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, ఫిట్‌నెస్ మరియు సామాజిక చైతన్యం కోసం కడ ఈ తరహా కార్యక్రమాలను కొనసాగిస్తుం దని కడా పిడి తెలిపారు. గత పది పదిహేను రోజులుగా యోగాసనాలపై అవగాహన కల్పించేందుకు కుప్పం మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు చేస్తున్న కృషిని నేతలు అధికారులు అభినందించారు. చివరగా యోగా ఆసనాలకు సంబంధించి ఓ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, ఆర్డిఓ శ్రీనివాసరాజు, ఆర్టిఏ జాయింట్ కమిషనర్ క్రిషణవేణి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, నేతలు పి.గోపీనాథ్, సత్యేంద్ర శేఖర్, జిమ్ దాము, జాకీర్ అహ్మద్, సోము, మాజీ జెడ్పిటిసి పి సాంబశివం, ఆర్.ఆర్. రవి, అంబామహేష్, అధికారులు డిఎస్పి బి. పార్థసారథి, ఎక్సైజ్‌శాఖ, పోలీసు అధికారులు, సిరికళాక్షేత్రం స్థాపకురాలు సునీత మహేష్, మున్సిపల్ అధికారులు, కుప్పం మండల వైద్యాధికారులు దీప్ కుమార్, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు, కుప్పంమండల యోగా గురువులు గణేష్, ఏకాంబరం, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## యోగాసనాలు దినచర్యలో భాగం కావాలి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 21:**
యోగాసనాలు దినచర్యలో భాగంకావాలని విజయవాణి విద్యాసంస్థల అధినేత నాయుని చంద్రశేఖర్ మూర్తి మండల ప్రత్యేకఅధికారి విజయకుమార్ అన్నారు. చౌడేపల్లి మండలం విజయవాణి నగర్‌లోని విద్యాసంస్థల నందుయోగాంధ్రలో భాగంగా అధికారులువిద్యార్థులచే యోగాసనాలు వేయించారు. పాఠశాలపరి ధిలోని దాదాపు1200 మంది విద్యార్థులు తెల్లవారుజామున పాఠశాల ఆవరణంలోకి చేరుకుని యోగాసనాలు వేశారు. అదేవిధంగా నాయుని చంద్రశేఖర్ మూర్తియోగా సనాల వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. యోగాసనాలు జీవన ప్రమాణంలో భాగస్వాములు కావాలన్నారు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే ఆసనాలు ఒక్కటే మార్గమని ధ్యానం అంటే శ్వాస మీద ద్యాస ఉంచ డమేనని ఆయనఈ సందర్భంగా వివరిం చారు. అనంతరం అధికారులు విద్యార్థులు యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతి ఎంపీడీవో లీలా మాధవి ఎంఈఓ కేశవరెడ్డి, ఏవో పురుషోత్తం రెడ్డి, విజయవాణి విద్యాసం స్థల ఐసిఎస్ఇ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, గురుకులం ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమల డైరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం!!



**శాంతీపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**
మొరసనపల్లి పంచాయతీ కనుమలదొడ్డి గ్రామంలో గల తిరుమల పాలసీతలీకరణ కేంద్రం ఆధ్వర్యంలో పీఈఎస్‌మెడికల్ కళాశాల కుప్పం, హురిఖెన్ వెట్స్ చారిట బుల్ ట్రస్ట్ చెన్నై వారి సౌజన్యం ముస్తా హల్లి గ్రామం నందు ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 200మంది రైతులకు బీపి, షుగర్, యూరిన్, ఈసీజీ, నేత్ర, వివిధ ఆరో గ్యరక్తపరీక్షలను వైద్యులచే చేయించారు. ఈ సందర్భంగా తిరుమల డైరీ ప్రొక్యూర్ మెంట్ హెడ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పాడి రైతుల ఆరోగ్యసంరక్షణలో భాగంగా డైరీ వారు ఈ వైద్య శిబిరాన్నిఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సదవకాశంను పాడి రైతులం దరూ ఉపయో గించుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల డైరీ ఆగ్రోసర్వీస్ మేనేజర్ జయబాల్, రీజనల్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి, ఏ.ఎం.రాజన్న, సతీష్ బాబు, సురేష్, రజనీకాంత్, శివ, యాసీన్, పిఈఎస్ వైద్యులు హురికేన్ వెడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చెన్నై, సిబ్బంది ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

## మోదీ యోగ ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పిన మార్గదర్శి డా. చంద్రప్ప



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**
శ్రీకాళహస్తి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజలలో విశేష స్పందన పొందుతోంది. ప్రధాని పాల్గొన్న యోగా వేడుక దేశవ్యాప్తంగా ప్రజలలో యోగా పట్ల అవగాహనను పెంచగా, ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు స్థానిక స్థాయిలో యోగా కార్యక్రంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డా. చంద్రప్ప , మిత్రులతో కలిసి యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మోదీ ఆశయాలకు అనుగుణంగా ఆరోగ్య భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. డా. చంద్రప్ప మాట్లాడుతూ ప్రధాని మోదీ యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పిన మార్గదర్శి. ఆయనే చూపిన దారిలో అందరూ నడవాలి. యోగా అనేది ఒక ఆరోగ్య సాధన మాత్రమే కాదు అది జీవన శైలి. ఈ రోజు నేను మిత్రులతో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. అని పేర్కొన్నారు. ప్రధాని విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి వేలాది మంది హాజరయ్యారు. యోగా సాధనతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని, ప్రతి ఒక్కరూ నిత్యం కనీసం కొన్ని నిమిషాలు యోగాసనాలకు సమయం కేటాయించాలని డా. చంద్రప్ప



## లీలా లిటిల్ హై స్కూల్ నాకు సంబంధించినదే... డాక్టర్ సోమశేఖర్ నాయుడు

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**



ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్‌లో ఉన్న లీలా లిటిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నాకు సంబంధించినదే అని పాఠశాల యాజమాని డాక్టర్ సోమశేఖర్ నాయుడు తెలిపారు శనివారం ఎస్ఆర్‌పురం మండలంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపు 35 సంవత్సరాలుపైగా నా భార్య లీలావతిచో వ్యవతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం అందించాలని లీలా లిటిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌ను స్థాపించడం జరిగింది అందులో నా మిత్రుడు నాకు బంధువు అయిన రాజేంద్ర నాయుడుని పాఠశాల ట్రెజరీగా నియమించుకోవడం జరిగింది. అంతే తప్ప అతనికి మా పాఠశాలకు ఎటువంటి రైట్స్ అతనికి లేదు అనవసరంగా శుక్రవారం మా పాఠశాల ముందు ఈ పాఠశాల స్థలం నాది అంటూ మా పాఠశాల నా మనోభావాలు దెబ్బతీసేలా చేశారు. కాబట్టి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డాక్టర్ సోమశేఖర్ నాయుడు తెలిపారు.

## మండలంలో మారుమ్రోగిన ప్రపంచ యోగా డే....



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 21:**
పలమనేరు నియోజకవర్గం వీకోట మండలంలో ఏ పాఠశాల వద్ద చూసిన ఏ కార్యాలయం వద్ద చూసిన పండగ వాతావరణం తలపించే విధంగా ప్రపంచ పదకొండవ యోగ డే ను అధికారులు విద్యార్థులు సామాన్య పౌరులు ఘనంగా నిర్వహించినారు. ఇందులో భాగంగా వీకోటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రపంచ. 11వ యోగా డే కు ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు హాజరైనారు. యోగ అనంతరము జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ యోగా అనేది తమ శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని ప్రతి మనిషి ప్రతిరోజు వ్యాయామంతో పాటు యోగ ఆసనాలు వేయడం వల్ల మనసుకు ఎంతో ఉల్లాసం కలుగుతుందని మనుషుల యొక్క ఒత్తిడిని జయించవచ్చునని ఆయురారోగ్యముగా ఉండవచ్చునని పిలుపునిచ్చినారు. ఈ సందర్భంగా యోగా చేయించడానికి ప్రత్యేకంగా విచ్చేసిన యోగా ఉపాధ్యాయులను శాలువాలు, బహుమతులతో ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ జి శ్రీనివాసులతోపాటు వీకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గేయం రంగనాథ్ మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్,మండల అభివృద్ధి అధికారి, ఉపాధ్యాయులు మరియు యోగ పై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుల్లూరు క్రాస్ నడిరోడ్డులో మహిళపై దాడి




**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 21:**
పుల్లూరుక్రాస్ నడిరోడ్డులో మహిళపై విచక్షణ రహితంగా దాడిచేసిన సంఘటన ఎస్ఆర్ పురం మండలంలో చోటు చేసు కున్నది స్థానికుల కథనమేరకు ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్‌లో నాగవేణి అనే మహిళ శుక్రవారం ఇంటి దగ్గర ఒంటరిగా ఉండడంతో ఎగువ ఆర్ఆర్‌పురం గ్రామానికి చెందిన దిలీప్ నాయుడు అకారణంగా నాగవేణి అనే మహిళపై విచక్షణరహితంగా దాడి చేసి రొమ్ముపై ఎక్కడబడితే అక్కడ కొట్టడం స్పృహ తప్పి పడిపోయింది అనంతరం ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినా దాడి చేసిన దిలీప్ నాయుడు పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శనివారం ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్ ముందు పోలీసులు న్యాయం చేయాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం నాకు న్యాయం చేయకుంటే ఆత్మహత్య శరణం అని నాగవేణి తెలిపారు.

### విద్యార్థులపై బలవంతపు ఫీజుల వసూళ్లపై

## తగిన చర్యలు తీసుకోవాలి

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**



అన్నమయ్యజిల్లా పీలేరు విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ, ఎన్.ఎస్. యూ. ఐ జిల్లా అధ్యక్షులుసాయి సంపత్ కుమార్ మదన పల్లి డిప్యూటీఎడ్యుకేషన్ ఆఫీసర్,పీలేరు మండల విద్యా శాఖ అధికారి అయినటు వంటి లోకేశ్వర్ రెడ్డికి వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ అప్పటి యూపీఏ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన చట్టం లక్షలాది పేద విద్యార్థులకు ఒక వెలుగు చూపింది. కావున రాష్ట్ర విద శాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాశాఖ బాధ్యత తప్పినయాజమాన్యా లపై గుర్తింపు రద్దు చేయాలన్నారు.

## పలుగ్రామాల్లో ఆర్వోవాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 21:**



శ్రీకాళహస్తి ఓబులాయ పల్లి ఎస్టీ కాలనీ, ఎర్రంరెడ్డి పల్లె నందు ఎన్నికల సమయంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా పర్యటించి తాగునీటి సమస్య తీరుస్తానని హామీ ఇచ్చిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి . ఇచ్చిన హామీ మేరకు శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఓబులాయ పల్లి ఎస్టీ కాలనీ , ఎర్రంరెడ్డి పల్లె నందు ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించి కాలనీ వాసుల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలం ఓబులయపల్లి పాఠశాలను సందర్శించి పాఠశాలకు మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని అని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143